తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
21 సెప్టెంబర్ 2025
పేజీలు : 14

# దేశంలోనే నెంబర్ వన్ నర్మట పామ్‌ఆయిల్ ఫ్యాక్టరీ

- ప్రపంచంలోని అత్యాధునిక యంత్రాలతో ఫ్యాక్టరీ నిర్మాణం
- త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభం
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**నంగునూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
దేశంలోనే నెంబర్ వన్ నర్మేట్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అని ప్రపంచంలోనే ఆత్యాధునిక యంత్రాలతో ఫ్యాక్టరీ నిర్మాణం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నిర్మించిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి సందర్శించి డ్రై రన్ ద్వారా జరుగుతున్న ముడి పామాయిల్ ఉత్పత్తినిపరిశీలించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 'ప్రపంచంలోని అత్యాధునిక యంత్రాలతో కూడిన యంత్రాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నర్మెట్టాలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నిర్మించాం. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించి, ఫ్యాక్టరీ వద్ద రాష్ట్రంలోని లక్షమంది ఆయిల్ ఫామ్ రైతులతో సభ నిర్వహిస్తాము. రాష్ట్ర మంత్రిగా మొదటి సంతకం ఈ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించినది చేశాను. *మిగతా 5లో..*



## పర్యాటక కేంద్రంగా మంజీరా బ్యారేజ్

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ నిహెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చురి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి. శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్, ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న *మిగతా 4లో..*

## జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి 167కే నిర్మాణ పనులు

**భూ సేకరణను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేస్తాం**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20(జనంసాక్షి):**
రాష్ట్రంలో కోనసాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లు ను ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లు, జాతీయ రహదారుల, రెవిన్యూ అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణాల పురోగతి కోసం కావాలని భూ సేకరణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష *మిగతా 6లో..*



## రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** జాతీయ నూనె విత్తుల అభివృద్ధి పథకం కింద జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని 5475 మంది రైతులకు ఒక్కో రైతుకు ఒక ఎకరానికి 60 కిలోల చొప్పున సుమారు రూ. 3.94 కోట్ల విలువైన వేరుశెనగ విత్తనాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఆయా మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఈ విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నియోజక వర్గం లోని రైతులకు 40శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలను *మిగతా 4లో..*

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి):** బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సాంప్రదా యాలకు ప్రతీక అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. శనివారం నారా యణ పేట డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్స వాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బతుకమ్మను ఎత్తుకుని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, కాలేజీ ప్రిన్సిపాల్వసంత, అధ్యాపకులు పాల్గొన్నారు. *మిగతా 12లో..*

# నారాయణ గురు సంఘ తత్వవేత్త : బీసీ సంఘం



**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
నారాయణగురు సంఘ సంస్కర్త, తత్వవేత్త అని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం నాయకులు అన్నారు. మక్తల్ అతిథి గృహంలో ఆధ్యాత్మిక సమానత్వాన్ని మానవాళికి ఐక్యతను ప్రోత్సహించి, సమాజంలోని మూఢ నమ్మకాలను, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన నారాయణ గురు వర్ధంతిని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ గురువు గొప్ప సంఘ సంస్కర్త, తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు, ఆయన సామాజిక సమానత్వం, ఆధ్యాత్మిక జ్ఞానోదయం పట్ల చేసిన కృషికి చేసిన మహానుభావుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, మక్తల్ నియోజకవర్గం కన్వీనర్ లొట్టి శివకుమార్, కాట్రేపల్లి మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాగనూర్ మండల కన్వీనర్ నజీర్, టింగిలి నరేష్, గుంతలి ఆంజనేయులు, కావాలి వెంకటేష్, కలాల్ వెంకటేష్ గౌడ్, కురువ అంజి పాల్గొన్నారు.



# మహ్మద్ నిజాముద్దీన్ కుటుంబానికి అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తో మాట్లాడి స్వదేశానికి మృతదేహాన్ని తెప్పిస్తాం మహ్మద్ నిజాముద్దీన్ మృతి పైన నిష్పక్షపాతంగా విచారణ జరుపాల్సిన బాధ్యత అమెరికా ప్రభుత్వం పైన ఉంది. అమెరికాలో పోలీసుల ఫైరింగ్ చేత మృతి చెందిన మహబూబ్ నగర్ నగరానికి చెందిన మహ్మద్ నిజాముద్దీన్ కుటుంబానికి అండగా ఉంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని బికె రెడ్డి కాలనీలో గల మృతుని ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ చదువుకోవడానికి అమెరికాకు వెళ్ళి అక్కడ ఒక మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగం సంపాదించుకొని, జీవనం సాగిస్తున్న మన నగరానికి చెందిన నిజాముద్దీన్ అమెరికా పోలీసులు జరిపిన ఫైరింగ్‌లో అకాల మరణం చెందారని, ఇది ఎంతో బాధాకరమైన విషయం అని చెప్పారు. మృతుని మృతదేహాన్ని ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నామని, గౌరవ మహబూబ్ నగర్ ఎంపి శ్రీమతి డికె అరుణ చర్చించామని, అందుకు సంబంధించి, సచివాలయం నుంచి విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖలు పంపించామని తెలిపారు. ఎంపి కూడా చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక ప్రత్యేక అధికారిని నియమిం చిందని చెప్పారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా మృతదేహాన్ని ఇండియాకు రప్పిస్తామని తెలిపారు. నిజాముద్దీన్ మృతి పైన, మృతుని కుటుంబ సభ్యులకు ఉన్న అనుమానాలను తొలగిం చాలంటే కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిన బాధ్యత అమెరికా ప్రభుత్వం పైన ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, ఖాజా పాషా, ప్రశాంత్, అంజద్, ఉమర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీ బిడ్డకి డాక్టర్ సీటు..



**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
నేడు వెలువడిన ఎంబిబిఎస్ ఫలితాలలో శ్రీరంగపూర్ మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కు చెందిన నాగమ్మగారి స్వామి, రాధ గార్ల కుమారుడు మనోజ్ 384 మార్కులతో నిర్మల్ (ఆదిలాబాద్)ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించడం జరిగింది. మొదటి నుండి కూడా గురుకుల ప్రభుత్వ పాఠశాలలో(దేవరకద్ర) ఇంటర్మీడియట్ అచ్చంపేటలో, ఒక సంవత్సరం గౌలిదొడ్డి ప్రభుత్వ కళాశాలలో కోచింగ్ తీసుకుని కష్టపడి చదివి ఈ సీటు సాధించడం జరిగింది. తల్లి తండ్రులు ఇద్దరు కూడా హైదరాబాద్ లో దినసరి కూలీలుగా పని చేస్తూ తమ కుమారుడిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించారు. ఇప్పటి వరకూ అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో మనోజ్ తో కలిపి నలుగురు సీటు సంపాదించారు. ముందు ముందు మరెన్నో ఉన్నత చదువులు చదివి అంబేద్కర్ కాలనీకీ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజయానికి గ్రామస్తులు మరియు అంబేద్కర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోతలు వేళాయ పాత బోనస్ రాదాయే



**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
అక్టోబర్ ఒకటవ తేదీ నుండి వానకాలం దాన్యం సేకరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుంది కానీ జిల్లాలో ముందుగా నాట్లు వేసిన పొలాలు మరో వారం పది రోజులలో వరి కోతలు ప్రారంభమవుతాయని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా అకడ్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇంతవరకు పాత యాసంగి సన్న రకాల ఒక్క ఎకరానికి 24 కింటాళ్లు ధాన్యాన్ని వద్దు పంట పండించి రైతులు ప్రభుత్వానికి అమ్మినారు కానీ అమ్మిన రైతులకు ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయల బోనస్ బకాయిలు చెల్లించలేదని, రైతులు నిరాశకు గురి కావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వము నుండి బోనస్ డబ్బులు వస్తాయని వానకాలపు పంటకు పెట్టుబడికి సరిపోతావని ఎంతో ఆశపడ్డారు. కానీ ప్రభుత్వము రైతుల ఆశలపై నీళ్లు చల్లింది రైతులు వానాకాలం పెట్టుబడికి వడ్డీ వ్యాపారం ఆశ్రయించి ఎక్కువ వడ్డీ తీసుకుని పంటలు పండిస్తున్నారు. మరలా ప్రభుత్వం రైతుల దగ్గర వానాకాలం వరి ధాన్యాన్ని తీసుకుంటామని బోనస్ ఇస్తామని మభ్యపెట్టి మోసం చేస్తుంది ఎందుకనగా ప్రభుత్వం ప్రతినెల ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేయాలి కావున రైతులకు బోనసిస్తామని ఆశ చూపి మోసం చేస్తుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మొండివైఖరి వదలి రైతులు పండించిన పంటకు పాత బకాయిలు చెల్లించాలి. వానకాలం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామని తెలిపారు. రైతులకు పాత బకాయిలు చెల్లించే వరకు రైతు పచ్చపాతిగా తెలుగుదేశం పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు







**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 20(జనం సాక్షి):** రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో.... ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ.. ఒక్క జాములాయే చంద మామ.. అంటూ విద్యార్థినిల ఆటపాటలతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ముందస్తుగానే బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణలో ఈ నెల 21వ తేదీ నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభం కానున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ సంబరాల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ పుష్పాలతో బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో వందలాదిగా తరలివచ్చిన విద్యార్థినిలు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పర్ణికారెడ్డి పేర్కొన్నారు. మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. బతుకమ్మ ఆటలతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది.





# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకండి

**జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా**



**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం పెంచవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, సంబంధిత అధికారులు కర్ణాటక ప్రభుత్వానికి చెప్పాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ డ్యాం ఎత్తు 519 అడుగుల నుంచి 524 అడుగులు పెంచితే తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలు ఎడారులుగ మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్లు రాక పడాయ్యే ప్రమాదం ఉంది అని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తో కలిసి సుప్రీంకోర్టులో గట్టి వాదనలు వినిపించి తెలంగాణ రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కర్ణాటక మంత్రిమండలిలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచాలని నిర్ణయించిన విషయంపై స్పందించి తెలంగాణ రైతులకు అండగా నిలిచి వారి అనుమానాలు తీర్చాలని అన్నారు. ఆల్మట్టి డ్యాం నిండిన తర్వాత జూరాల ప్రాజెక్టు నీళ్లు వస్తాయని అన్నారు. ఒక వేళ ఈ డ్యాం ఎత్తు పెంచితే జూరాల ప్రాజెక్టు కూడా నీళ్లు రావడం కష్టం అని అన్నారు.

# భక్తుల కొంగు బంగారంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి

## రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు





**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** కొలిచిన భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత భక్తులు కోరిన కోరికలు తీర్చి భక్తుల పాలిట కల్పవల్లిగా వెలుగొందుతోంది. దాతల సహకారంతో నిర్మాణం చేపట్టుకున్న దేవాలయం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ దివ్య క్షేత్రంగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. జడ్చర్ల మున్సిపాలిటీ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి ఏటా అమ్మవారికి శ్రావణమాసం చివరి ఆదివారం వైభవోపేతంగా బోనాల మహోత్సవాన్ని నిర్వహిస్తారు. పట్టణ మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. బోనాల పండుగ సందర్భంగా సందర్భంగా భక్తులు పొట్టేళ్లను సమర్పిస్తారు. అలాగే విశేష సందర్భాలలో రోజువారి పూజ కార్యక్రమాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**భక్తుల అపార నమ్మకం:**

బంగారు మైసమ్మ గుడి ప్రత్యేకత ఏంటంటే సంతానం లేని వారికి సంతానం పెల్లి కాని ఆడపిల్లలకు పెల్లి అవుతుంది, ఉద్యోగం లేని వారికి ఈ అమ్మవారిని పూజిస్తే ఉద్యోగం వస్తుందని భక్తుల నమ్మకం, ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. చీర సారె తో పాటు, అమ్మవారికి ఓడిబియ్యంతో బోనం కూడా సమర్పిస్తారు. అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపార నమ్మకం.

**రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు:**

శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏటా వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మహిళా భక్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని, మాస శుద్ధ పాడ్యమి తేదీ: 22 సోమవారం నుంచి దశమి 2 అక్టోబర్ వరకు ప్రతిరోజు ఉదయం నిర్వహించే ఉత్సవాలలో భక్తులు, దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి దుర్గాదేవి ఆశీస్సులు పొందాలని దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.



# జ్ఞాన సంగమ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కృష్ణ, సెప్టెంబర్ 20(జనం సాక్షి)**

మండలంలోని శ్రీ జ్ఞాన సంగమ ప్రైవేట్ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. తంగేడు చామంతి బంతిపూలు ఇలా తీరక పూలతో బతుకమ్మను అలంకరించి అద్భుతమైనటువంటి ఆటపాటలతో బతుకమ్మను ఆడారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి బతుకమ్మ పండుగను ప్రతి ఒక్క ఆడపడుచు కొంగు బంగారం లాగా కొలిచేటువంటి బతుకమ్మ పండుగ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతుంది ఈ నేపథ్యంలో శనివారం శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో బతుకమ్మ పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శీలా, మంజునాథ్, వెంకట్ రెడ్డి, తాయప్ప, మ్యాకల్ భీమ్, ప్రభు విష్ణు జయశ్రీ, అంబికా, భాగ్య, పార్వతి అప్పాన, ఈశ్వరి, పూజ శ్రీదేవి సుకన్య, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు ఆడపిల్లలకు అందరికి ఇవ్వాలి

**- జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బాల్ రాంరెడ్డి డిమాండ్**

**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ ఆడపడుచులకు అందరికి ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సంఘంలో ఉన్న వారికి మాత్రమే ఇస్తాం అంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్క ఆడపడుచులకు బతుకమ్మ చీరలను తక్షణమే అందించాలని అన్నారు. నారాయణ పేట జిల్లా లో బతకమ్మ పండగను ఘనంగా జరుపుకుందాం అని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,**

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**కల్వకుర్తి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు పాల్గొనవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా షూటింగ్ బాల్ దినోత్సవం



**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**

షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో షూటింగ్ బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా నుండి జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న షూటింగ్ బాల్ క్రీడాకారులను శనివారం సత్యసాయి బాబా మందిరంలో శాలువా, మెమెంటో, మెడల్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ జాతీయస్థాయిలో పాల్గొన్న బాల బాలికలు భవిష్యత్తులో జాతీయస్థాయిలో వారు పొందిన సర్టిఫికెట్స్ పై చదువుల కొరకు, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల కొరకు ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిదండ్రులు బాల బాలికలను క్రీడల వైపు మళ్ళించాలని, క్రీడల వలన సమాజంలో గౌరవము, సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము, బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రాబోవు రోజుల్లో బాలబాలికలందరూ జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొన్న బాలబాలికలను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, పి ఈ టి స్వప్న, అనిత, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి ఆర్. స్వప్న, గోల్డ్ మెడల్స్ సాధించిన అనూష, దివ్య, ప్రవీణ, విద్య శ్రీ, పరిసరాములు, వెంకటేష్, రమేష్, త్రివేణి, శిరీష, శ్రీజ, నర్మదా, జ్యోతి, అంబిక, రాజేష్, రాధమ్మ ,తల్లిదండ్రులు, సంతోష, ఆంజనేయులు, యాదగిరి, నరేందర్, హనుమంతు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ ఉంటేనే సమర్థ భారత్ సాధ్యం

**పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యమైన భారత్ గా వర్ధిల్లుతుంది**

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి సెప్టెంబర్ 20(జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి సేవాపక్షంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ సుమారు 9 సంవత్సరాల క్రితం ప్రధాని మోడీ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున భారతదేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారని తెలిపారు. గ్రామాలు కూడా శుభ్రంగా ఉండాలని దేశంలోని ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి స్వచ్ఛభారత్ కింద సిసి రోడ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు సుమారు 10 కోట్ల రూపాయలు నిధులు రావడం జరిగింని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా మోరీలలో రోడ్లపై చెత్తను వేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశం సమర్ధంగా ఉండాలంటే ముందు దేశంలోని ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రాంతాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలి అప్పుడే ఆరోగ్యవ ంతమైన దేశంగా ఉంటుందని తెలిపారు. దేశంలోని ప్రజలు భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడతారని అప్పుడు భారతదేశం సమర్థ దేశంగా సమర్థభారతగా ప్రపంచం ముందు నిలుస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు, బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుత్రాల రాంభూపాల్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్,సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి,పాలకూరల రవి గౌడ్,సురేందర్ గౌడ్,లింగారెడ్డి, బీజేవైఎం చంద ముదిరాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,గిడ్డి నర్సిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,మత్రిపల్లి సురేష్ యాదవ్,అరవింద్ రెడ్డి, పురం మహేష్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, పానుగంటి మల్లేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు

అందించనున్నట్లు వివరించారు. నూనె విత్తుల అభివృద్ధి పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఎంపిక చేసిన క్లస్టర్లలో 5475 ఎకరాల (2190 హెక్టార్లు)ను వేరుశనగ సాగు కోసం ఎంపిక చేసినట్లు శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలో 500 హెక్టార్లు, మిడ్జిల్ మండలంలో 500 హెక్టార్లు, నవాబుపేట మండలంలో 500 హెక్టార్లు, ఊర్కొండ మండలానికి 600 హెక్టార్లు, బాలానగర్ మండలానికి 60 హెక్టార్లు, రాజాపూర్ మండలానికి 30 హెక్టార్లు చొప్పున ఈ పథకంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. జడ్చర్ల మండలంలో ఆలూరు, కొండేడు, పెద్ద ఆదిరాల, మల్లెబోయిన్ పల్లి, నస్రుల్లాబాద్, పోలేపల్లి, గంగాపూర్, జడ్చర్ల, కోడుగల్ గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేసారని చెప్పారు. మిడ్జిల్ మండల పరిధిలోని మిడ్జిల్, వస్పుల, కొత్తూరు గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేయగా, బాలానగర్ మండలంలో చిన్నరేవల్లి, రాజాపూర్ మండలంలో పలుగు తాండాలను వేరుశనగ క్లస్టర్లుగా వ్యవసాయ అధికారులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ఊర్కొండ మండలంలో బొమ్మరాసిపల్లి, మాదారం, రాచపల్లి, రేవల్లి, ఊర్కొండ గ్రామాలను వేరుశనగ క్లస్టర్లుగా అధికారులు ఎంపిక చేసారని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 60 కిలోల వేరుశెనగ విత్తనాలు చొప్పున ఉచితంగా ఇస్తారని చెప్పారు. అదేవిధంగా వ్యాల్యూచైన్ క్లస్టర్స్ (వీసీసీ) పథకంలో భాగంగా రైతుల పొలాల్లో భూసార పరీక్షలు, వేరుశెనగలో మంచి దిగుబడులు సాధించడానికి అవసరమైన శిక్షణలు ఇవ్వడంతో పాటుగా స్వచ్ఛంధ సంస్థల ద్వారా మార్కెట్ లింకేజీలను కూడా ఇప్పించడానికి ప్రయత్నించడం జరుగుతుందన్నారు. ఈ పథకాలకు సంబంధించిన ఇతర సమాచారం వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఇఓ) సంప్రదించాలని సూచించారు.



# మహబూబ్ నగర్ అభివృద్ధియే ముఖ్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 20(జనం సాక్షి):** మహబూబ్ నగర్ అభివృద్ధియే తనకు ముఖ్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరంలోని అప్పన్నపల్లి మూడవ వార్డులో 10 లక్షల రూపాయల జనరల్ ఫండ్‌తో సిసి రోడ్ నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గత 20 నెలలుగా ఎన్నడూ లేనివిధంగా అభి వృద్ధి అన్ని కాలనీల్లో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, నాయకులు గుమాల్ శ్రీను, రామకృష్ణ , శివ, పురుశోత్తం, అర్షద్ అలి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా మంజీరా బ్యారేజ్



విషయాన్ని కలెక్టర్ గమనించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఎండబ్ల్యుఎస్, ఎస్‌బి పరిధిలోని ప్రాంతాలను పరిశీలించి వ్యర్థ జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపాదనల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పీహెచ్‌సీలో వైద్య శిబిరం

**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ మండలంలోని కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంప్‌లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి కార్తీక్, డాక్టర్ సాయి శాంతా రెడ్డి, పి ఎస్ సి వైద్యుడు డాక్టర్ తిరుపతి, సిహెచ్ఓ సాయిబాబా, సూపర్వైజర్లు సులోచనమ్మ, అండలమ్మ, ఫార్మసిస్ట్ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, సూపర్వైజర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి




- మండల విద్యాధికారి నిజాముద్దీన్

**కృష్ణ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ చూపించి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారాని ,మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు, అలాగే ఆటలలో విద్యార్థులు విధిగా పాల్గొనడమే విజయానికి మొదటి మెట్టు అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు, తరువాత ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ను అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, నల్లే శివరాజ్, రాఘవేంద్ర, అనిల్, పిఈటి లు మీనా కుమారి, సౌమ్య, రవి, రాజు, నవనీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు యాజమాన్యం సహకారంతో మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ చూపించి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారాని,మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు, అలాగే ఆటలలో విద్యార్థులు విధిగా పాల్గొనడమే విజయానికి మొదటి మెట్టు అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు, తరువాత ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ను అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, నల్లే శివరాజ్, రాఘవేంద్ర, అనిల్, పిఈటి లు మీనా కుమారి, సౌమ్య, రవి, రాజు, నవనీత, సీఆర్‌పి అమీన్ రెడ్డి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతికి బాట

- ఎచ్ ఎం. దండు శేఖర్

**కృష్ణ, సెప్టెంబర్ 20(జనం సాక్షి):** ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరి భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతికి బాట వేయగలమని ముడుమాల్, ప్రభుత్వ పాఠశాల ఎచ్ ఎం.దండు శేఖర్ అన్నారు.రాష్ట్ర విద్యా శాఖ, నారాయణ పేట జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కృష్ణ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల్‌లో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నిర్మాణాత్మక మూల్యాంకన 1, 2 లో విద్యార్థులు సాధించిన ప్రగతిపై తరగతి వారిగా చర్చించారు.దసరా సెలవుల్లో విద్యార్థులు ఇంటి దగ్గర సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తేది 21నుండి 30 వరకు పది రోజులకు ప్రతి రోజూ రెండు గంటల హోం వర్క్ ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై తల్లి దండ్రులు ఇంటి దగ్గర శ్రద్ధ తీసుకోవాలని




పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగిన టిఎల్ ఎం లో మన పాఠశాల విద్యార్థుల ప్రదర్శనను, ఉపాధ్యాయ బృందం కృషిని ప్రశంసించారని తెలి పారు. విద్యార్థులు ఎక్కువగా ఉండ దం, సరిపడా ఉపాధ్యాయు లు లేనందున వల్ల దసరా సెలవుల అనంతరంపై అధికారులను తల్లిదండ్రుల బృందంతో కలసి సమస్యకు పరిష్కారం చూపాలని నిర్ణయించారు. ఈ సమావే శంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మా వతమ్మ ,వాలంటీర్ శిరీష,సోఫీ, శివమ్మ, వెం కటప్ప, రంగప్ప, మారుతి, హనుమంతు, అం జప్ప, రాందేవప్ప, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 21నుంచి సెపక్ తక్రా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలు








**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 20 జనంసాక్షి**

సెప్టెంబర్ 21 నుంచి 22 వరకు వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం లో సెపక్తక్రా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ నేడొక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న 11వ సెపక్తక్రా టోర్న మెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శని వారం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని గతంలో ఉన్న పది జిల్లాల పరిధిలో మొత్తం 20 టీములు ఈ పోటీల్లో పాల్గొంటారని 10 టీములు మహిళలు 10 టీంలు పురుష క్రీడాకారులు సెపక్తక్రా టోర్నమెం టులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సెపక్తక్రా పోటీల్లో వనపర్తి నియోజకవర్గం లోని జిల్లా ఖిల్లా గణపురం మండలానికి చెందిన జాతీయ క్రీడాకారిణి వనిత ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని ఆమె కూడా ఈ క్రీడా పోటీలో పాల్గొంటూ మరోసారి జాతీయస్థాయి నేషనల్ పోటీలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు భాస్కర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గట్టు వెంకన్న, ఉప్పల భాస్కర్, జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# దేశంలోనే నెంబర్ వన్ నర్మట పామ్ఆయిల్ ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులకు ఎక్కడ సమస్య రాకుండా చూశారు. జిల్లా అధికార యంత్రాంగం, ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణ వేగంగా జరిగేలా చూశారు. వారికి అభినందనలు. అధిక వర్షాలతో మధ్యలో కొంత అంతరాయమైన పనులు వేగంగా జరిగాయి.మన దేశం ప్రతి సంవత్సరం వంట నూనె కోసం లక్ష కోట్ల రూపాయలను ఇతర దేశాలకు చెల్లిస్తుంది.కేవలం మూడు శాతం నూనె మాత్రమే మన దేశంలో తయారవుతుంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇక్కడ ఆయిల్ రిఫైనరీ కూడా నిర్మిస్తున్నాము. కల్తీ లేని స్వచ్ఛమైన వంట నూనె ఇక్కడ ఉత్పత్తి అవుతది. ఎలాంటి పొల్యూషన్ రాకుండా పామాయిల్ గింజల పిప్పితో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము. కరెంటు ఇబ్బందికి కూడా ఫ్యాక్టరీకి ఉండదు. గింజల నుంచి కూడా ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తున్నాము. దాంతో రైతులకు మరింత ఆదాయం సమకూర్తుంది. ఈ ఫ్యాక్టరీలో ఓ.ఇ.ఆర్ కూడా అధికంగా ఉండడంతో భవిష్యత్తులో ఇక్కడ నిర్ణయించే ధరను నిర్ణయించి దేశంలోని ఆయిల్‌పామ్ రైతులకు చెల్లించడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లా పీఠభూమిలో ఎత్తైన స్థానంలో ఉంది రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేంద్ర స్థానంలో ఉంది ఎక్కడి నుండైనా సులభంగా ఆయిల్ ఫామ్ గెలలను రవాణా చేయవచ్చు.రైతులకు మూడు రోజుల్లోనే పేమెంట్ చెల్లిస్తున్నాము.దేశంలో 13 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుతుంది. దానిలో సుమారు పది లక్షల ఎకరాలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉంది. మానవ జన్మ ఉన్నంతవరకు ఆయిల్‌ని వాడుతూనే ఉంటారు. కాబట్టి పామాయిల్ రైతులకు డోకా లేదు భయపడకుండా ఆయిల్‌పామ్ సాగు చేయాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 79 వేల ఎకరాలలో ఆయిల్‌పామ్ పంట వస్తుంది. ఈ సంవత్సరంలో మరో లక్ష ఎకరాలు అదనంగా రావాలి రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక లక్ష ఎకరాల పామాయిల్ సాగు జరగాలి. ఈ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉంది. 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగితే మనమే దేశంలో మొదటి స్థానంలో ఉంటాం.ఆంధ్రాలో 40 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ మొక్కలనను నాటడం ప్రారంభించారు.

ఇప్పుడు అక్కడ ఐదు, ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతుంది. రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనే 6 లక్షల ఎకరాల్లో సాగు చేసి దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణని నిలపాలి. తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలవాలనేది మా ఆకాంక్ష. ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ మండలాల వారీగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం టార్గెట్ పెట్టి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి' అని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్, అయిల్ ఫెడ్ ఎండి. శంకరయ్య, జిల్లా ఉద్యానవనఅధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్, ఉద్యానవన వ్యవసాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో మెరిసిన ఆణిముత్యం

**కల్వకుర్తి సెప్టెంబర్ 20(జనం సాక్షి)**



కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా లక్ష్మి మేఘన ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 123 క్యాటగిరి తో 1207 ర్యాంకు సాధించి పరీక్షలో సత్తా చాటింది. నిన్న నిర్వహించిన మెడికల్ కౌన్సిలింగ్లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఉత్తమ ప్రతిభ చాటుకుంది. కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా శ్రీధర్ లావణ్య దంపతుల కుమార్తె లక్ష్మీ మేఘన తమ కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మను తయారు చేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిచంద్ర, తిరుపతి, జాంగీర్, రమేష్, మహేష్, లక్ష్మి కాంత్ రెడ్డి, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మహిళా సంఘాల నిర్వహణపై అవగాహన

**చిలప్ చేడ్,20సెప్టెంబర్ జనంసాక్షి :**

మండల సమైక్య కార్యాలయంలో మండలంలోని వివోఏ లకు గ్రామ సంఘాల పుస్తకాల నిర్వహణపై డీఎంజీ దత్తాత్రేయ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ సభ్యులతో మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత దిశగా సక్రమ పుస్తక నిర్వహణ పై సవివరంగా వివోఏలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఏపీఎం గౌరీశంకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాలు చిన్న సంఘాలు సకాలంలో పుస్తకం నిర్వహణ చేస్తూ ఆర్థిక క్రమశిక్షణలో ఆదర్శవంతంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డియంజి దత్తాత్రేయ, ఏపీఎం గౌరీశంకర్, సీసీలు వెంకటలక్ష్మి, శ్రీకాంత్ లక్ష్మణ్, అకౌంటెంట్ మానస,సిఏ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల బతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** మునిపల్లి మండలంలోని తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈనెల 22 నుంచి పాఠశాలలకు ప్రభుత్వం దసర సెలవులు ప్రకటించడంతో శనివారం బతకమ్మ సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అన్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో పూజించే పండగ అని కొనియాడారు. విద్యార్థులు కోలాటం ఆటలు బతుకమ్మ పేర్చుతూ పాడిన పాటలు ఎంతో ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**- సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి**

**చేర్యాల సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**

చేర్యాల పట్టణ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ చేర్యాల మండలం కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ మాట్లాడుతూ.. తాలూకా, నియోజకవర్గ కేంద్రంగా మున్సిపాలిటీగా ఉండి చరిత్ర కలిగినటువంటి ప్రాంతమైన చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రజల అత్యవసర సేవలో భాగమైన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి సుమారు 40 కిలోమీటర్ల నుంచి అగ్నిమాపక వాహనం రావాలంటే గంట సమయం పడుతుందని, సరైన సమయానికి సంఘటన స్థలానికి చేరుకోలేక విలువైన ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ప్రజలు ఎంతో నష్టపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చేర్యాల పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు రిక్కల మహిపాల్ రెడ్డి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి 167కే నిర్మాణ పనులు

సమావేశం నిర్వహించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరిస్తూ ఎన్‌హెచ్ 167 కే జాతీయ రహదారి 79.3 కిలోమీటర్ల మేర నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి కోల్లపూర్ సోమశిల వరకు 106.7 హెక్టార్ల విస్తీర్ణం భూమి అవసరం కాగా ఇప్పటివరకు 77.5 హెక్టార్ల విస్తీర్ణం భూ సేకరణ పూర్తి అయిందని, మిగిలిన 29.2 హెక్టార్ల విస్తీర్ణం భూ సేకరణ పనులను అక్టోబర్ 15 వ తేదీ వరకు భూ సేకరణ పనులను పూర్తిచేసి జాతీయ రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేస్తామని కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మూడు గ్రామాల పరిధిలోని భూ సేకరణ పనులను పూర్తి చేస్తామని, కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న కోర్టు కేసులను పరిగణనలోకి తీసుకొని వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాల్లో మిగిలిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి అమరేందర్ , నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆర్డీవోలు సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి , నేషనల్ హైవే డి ఈ రమేష్ బాబు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సూపరిండెంట్ నారాయణ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

**- పాల్గొన్న మండల ఎంపీడీవో కృష్ణయ్య**



**ఉర్కొండ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
స్వచ్ఛతా హి సేవ అనేది భారతదేశ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిం చే ఒక పౌర భాగస్వామ్య పారిశుధ్య ప్రచార కార్యక్రమమనీ,స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా, దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యకలాపాలను పెంచడానికి, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ప్రచార కార్యక్రమం జరుగు తుందని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మండల పరిధిలోని ఊర్కొండపేట, మాదారం, ఊర్కొండ పాఠశాలల యందు విద్యార్థులు, ఉపాధ్యాయులచే శ్రమదానం, ప్రతిజ్ఞ చేసి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నము భోజనం పరిశీలించడం, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, పాఠశాల రికార్డులను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. 10 వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించునట్లు కృషి చేయాలని ఉపాధ్యాయ బృందానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు మోతిలాల్,ఆనంద్, పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ అందరికీ ఉలెన్ జెర్సీ, రైన్ కోట్స్

**- పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న 117 మంది హోంగార్డ్ సిబ్బందికి ఉలెన్ జెర్సీ మరియు రైన్ కోట్ పంపిణీ చేసిన ఎస్పీ ఈ సందర్భంగా వరదల సమయంలో వారు చేసిన సేవలు మరువలేనివని తెలియజేశారు. మరియు ఉత్తమంగా నిబద్ధత తో పనిచేసే జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా హోంగార్డ్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు, జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని హోంగార్డ్ సిబ్బందికి ఉలెన్ జెర్సీ, రైన్ కోట్ ఇప్పించినందుకు జిల్లా హోంగార్డ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. హోంగార్డు ఇంచార్జ్ ఆర్ఐ రాఘవరావు జిల్లా హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బతుకు నేర్పేది బడి బతుకమ్మ



**- తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**

**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
బతుకమ్మ అంటే బ్రతుకునిచ్చే అమ్మ అని అర్థం అందులో భాగంగానే బతకడానికి జీవితంలో ఉపయోగపడే బతుకు పాఠాలు నేర్పేది అమ్మ ఒడిలాంటిది బడి బతుకమ్మ అని తెలుగు ఉపన్యాసకుడు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ఈనెల 21 నుంచి దసరా సెలవులను పాఠశాలలకు ప్రకటించడంతో శనివారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలను ఉట్టి పడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని ప్రపంచ తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. బతుకు అంటే మహిళలందరూ సంతోషంగా ప్రకృతిలో మమేకమై జరుపుకునే అద్భు తమైన పండుగని అన్నారు. బతుకమ్మ పండు గ వచ్చింది అంటే ఆడబిడ్డలకు ఎంతో సంతోషం కలుగుతుందని, దుర్గమ్మ అంటే ఆడపడుచు అని అందుకే బతుకమ్మను ప్రతి ఒక్క ఇంటి ఆడపడుచుగా భావిస్తారన్నారు. రకరకాల పువ్వులు కానుగ పూలు, తంగేడు పూలు, బంతిపూలు, చేమంతి పూలు, జిల్లేడి పూలు, గడ్డి పూలు కలిపి బతుకమ్మను పేర్చి శిఖరం లేదా శిగ మీద గుమ్మడి పువ్వు నుండి పసుపు కుంకుమలతో అలంకరిస్తారన్నారు. బతుకమ్మతో ఈ పూల పండుగని ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని విద్యార్థులకు వివరించారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలను పాడి, కోలాటాలు ఆడి, నృత్యాలు చేసి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భీంరెడ్డి, ఉపాధ్యాయులు సిద్రాం, రాధిక, ప్రభావతి, అరుణ, లక్ష్మీ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బతుకమ్మ సాంప్రదాయం ఎంతో గొప్పది

**- పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు**

**ఉర్కొండ సెప్టెంబర్ 20, (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ వేంకట వేంకట బాల్ రామయ్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థుల సమక్షంలో జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ పూలతో బతుకమ్మని పేర్చి బతుకమ్మ ఆట ఆడారు. తెలంగాణ సంప్రదాయం ఎంతో గొప్పదని యావత్తు ప్రపంచంలో ఎంతో గుర్తింపపడ్డదని పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు అన్నారు. ఉత్తమ బతుకమ్మ పేర్చిన 3వ, తరగతి విద్యార్థులు క్లాస్ టీచర్ హాబీబున్నిసా కి బహుమతి అందజేశారు .కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ కవి, రచయిత రామ్ పెరుమాండ్ల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మక్తల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
మక్తల్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు, నడవడికలు తెలియజేసుకోవడానికి ఇలాంటి పండగలు కారణమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఏ జి ఎం భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘుబాబు, ప్రైమరీ కోఆర్డినేటర్ మృదుల, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ శ్రీ లత, పాఠశాల డీన్ రఘు, ప్రైమరీ ఇన్చార్జ్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మహాలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జీవన విధానాలు పండుగలో ప్రతిబింబిస్తాయ్

**బతుకమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**
ఇసుకల పుట్టెను గౌరమ్మ... ఇసుకల పెరగెను గౌరమ్మ.. ఇసుకుల వసంతం గౌరమ్మ.అనే ప్రకృతిని ప్రేమించే గౌరవించే గొప్ప సంస్కృతి.. సాంప్రదాయాల పండుగ బతుకమ్మ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఉపాధ్యాయురాలు లక్కీరెడ్డి విజయ రూపొందించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు.. సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి. సాంప్రదాయాలను ఒడిసి పట్టె.. ఉట్టి పడే పండుగ బతుకమ్మ అని.. బోడెమ్మ పండుగ తో మొదలై సద్దుల బతుకమ్మ తో పక్షం రోజుల పాటు ఆడపడుచులు చేసుకొని పూల సంబురం బతుకమ్మ అని అన్నారు. స్త్రీ శక్తికి ప్రతీక అయిన ఈ పండుగ భావి తరాలకు అందించే గొప్ప సంస్కృతి సాంప్రదాయం ఈ పండుగనేనని చెప్పారు.. సాంకేతికత రావడం తో పుస్తకాల్లో పాడే సంస్కృతి దూరం అవుతుందని...ప్రకృతి ని ప్రేమించే.పూలను పూజించే స్త్రీ శక్తికి ప్రతీక ఈ బతుకమ్మ పర్వదినం అని.. పంచభూతాలను ఆరాదించే.. ఆడపడుచులు పూజించే పండుగ అని, తెలంగాణ జీవన విదానాలు.. కుటుంబ విలువలు ఈ పండుగలో ప్రతిబింబిస్తాయని చెప్పారు. సాంకేతికతకు అలవాటు అయిన ఈ కాలం లో వెనకటి కాలం జ్ఞాపకాలను నేటి తరం. ముందు తరాలకి ఉపయోగ పడే బతుకమ్మ పాటలు, చరిత్ర ఈ బతుకమ్మ పుస్తకం లో ఉట్టి పడేల పాటలు రూపొందిచారని చెప్పారు.. ఈ పాటలు సంస్కృతి, సాహిత్య



ప్రతీకలుగా నిలుస్తాయని.. బతుకమ్మ లో పెరిచే పూలు తంగేడు పూలు, చామంతి బంతి గడ్డి పూలు మందారం ఇలా పూల విశిష్టత.. బతుకమ్మ కు పెట్టె నైవేద్యాలు సత్తు పిండి, మలీద ముద్ద, పులిహోర, నువ్వుల పిండి ఇలా నైవేద్యాల ప్రత్యేకత ఎంటో పాటల రూపం లో తిసుక రావడం అభినందనియమని, ఉపాధ్యాయురాలు విజయను అభినందించారు. పుస్తక ఆవిష్కరణ ఆడపడుచుల ఎల్లవేళలా అండగా ఉండేటువంటి హరీష్ రావు యొక్క చేతుల మీదుగా ఆవిష్కరించబడటం అందరికీ ఆనందంగా ఉందని విజయ రెడ్డి తెలియజేశారు. పాల్గొన్న వారు కౌన్సిలర్ కొండం కవిత తడిసిన రమాదేవి, పురమాండ సుజాత, మంకాల నాగరాణి, జిడిగం ప్రసన్న, చిలివేణి ఉమా, కళాకారుని భవాని నాయకురాళ్ళు అనిత, స్వప్న, సుజాత రమా పాల్గొన్నారు.

# ఘనంగా బతకమ్మ సంబరాలు



ప్రధానోపాధ్యాయురాలు మాధవి, శ్రీవిద్య, ఉషశ్రీ , కల్పన, స్వరూప , శైలజ , సునీత, కృష్ణకుమారి , విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు



వివిధ పాఠశాలల్లో విద్యార్థుల ఆటపాటలు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 20( జనం సాక్షి):** సాంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమైన బతుకమ్మ సంబరాలు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈనెల 22 నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో శనివారం విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మండలంలోని పెద్ద చెల్మెడ, మునిపల్లి, పెద్ద గోపులారం, మునిపల్లి మోడల్ పాఠశాల, తాటిపల్లి, మల్లికార్జునపల్లి, కంకల్ పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడి ఆనందించారు.





**చిలప్ చేడ్, 20సెప్టెంబర్ జనంసాక్షి :**
మండలంలోని ఫైజాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులతో కలిసి పాఠశాల మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ విశిష్టత విద్యార్థులకు తెలియజేసే విధంగా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆట పాటలతో అలరించి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయురాలు నాగ లత,నవనీత,పద్మజ, కరుణ,రాధిక,ఇందూరి, విద్యార్థులతో కలిసి ఆటపాటలతో అలరించారు.





## జిల్లాలలో ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్యను పెంచాలి

- బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
గద్వాల జిల్లాలో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని శనివారం కలెక్టర్ కార్యాలయంలో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి కలెక్టర్ కి వినతిపత్రం ను సమర్పించినట్లు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు కురువపల్లయ్య అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండడం వల్ల విద్యార్థులకు ప్రభుత్వ హైస్కూలలో, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్లో నాణ్యమైన విద్య అందకపోవడం వల్ల విద్యార్థులే స్వచ్ఛందంగా రోడ్లపై కొచ్చి మాకు టీచర్లను కేటాయించాలని నిరసనలు చేస్తా ఉన్నారనీ,ఈ సందర్భంగా జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులు,నిరుద్యోగులు అందరూ అందరు కలిసి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. తక్షణమే ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యా ను అందించాలని, అదే విధంగా అవసరమున్న చోట ప్రత్యేకంగా విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు మహేష్,శీను,రమేష్, చందునాయక్, హాజర్,సునీల్, నాయుడు,మునిశేఖర్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి):**
చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే న్యాయం దక్కుతుందని నారాయణపేట డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి, నాగేశ్వరి అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం దామరగిద్ద మండలంలోని కనుకుర్తి, గడిముంకాంపల్లి, ఉడుమల్ గిద్ద గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. న్యాయప రమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలన్నా రు.అమ లు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ రాజేష్, అస్మా బేగం , నిరంజన్ కుమార్, ఏ ఎస్సై అరుణ్ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, తదితర లు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.



## కరాటే మాస్టర్ మహమ్మద్ సాజిద్ పాషాకు ఘన సన్మానం



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 20 :**
కరాటే బెల్టు టెస్ట్ టోర్నీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకునూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు, కరాటే మాస్టర్ డాక్టర్. మొహమ్మద్ సాజిద్ పాషాను విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు అభినందించారు. శనివారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శనిగరం వీరస్వామి అధ్యక్షతన జరిగిన పేరెంట్స్- టీచర్స్ సమావేశంలో పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల చేర్యాలలోని రేణుక గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించి ఆకునూరు విద్యార్థులచే ప్రభంజనం సృష్టించిన పాషా కు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. వారు విద్యార్థులకు ప్రతిరోజు ఉదయము 6 గంటలకు విచ్చేసి ఆత్మరక్షణకై బాల బాలికలకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారిని తయారు చేస్తున్న సందర్భంలో గ్రామ ప్రజలు అందె అశోక్, సూర రాజు, సూర సంపత్, అందె నాని, కొమ్ము రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాషాను అభినందించారు.

## చెరువులో పడి యువకుడు మృతి



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 20(జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బిబిపేట రమేష్ (32) సూరారం గ్రామంలోని రెడ్డి చెరువులో పడి మృతి చెందాడు. స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాలు ఏమనగా సూరారం గ్రామంలోని బిబిపేట రమేష్ తండ్రి బిబిపేట సత్తయ్య వయస్సు ( 32) రెడ్డి చెరువులో స్నానానికి వెళ్లి జారిపడి చెరువులో పడి చనిపోయాడు. అతడికి భార్య లక్ష్మి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సెలవుల్లో... ఊరెళ్తున్నారా..? భద్రం : ఎస్పీ



**నారాయణపేట బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవు లుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండా లని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిజిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.దసరా పండగ దృష్ట్యా చోరీల నియం త్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధు ల్లో గస్తీలు నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముందస్తు దొంగతనాల నిర్మూ లన కొరకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలని గమనిస్తూ ఉండాలి అని చెరు వులు, బావులు , కుంటల దగరకు వెళ్లకుండా చూసుకో వాలని సూచించారు.దసరాకి ఊరెళ్లే వారికి పలు సూచన లు చేశారు.నారాయణపేట లో ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,ఊరు వెళ్ళు న్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనిం చాలని చెప్పాలనీ,విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదని,ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణ లోనే పార్కింగ్ చేయాలనీ, రోడ్లపై నిలుపరాదని తెలిపారు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమ తోపాటే తీసుకెళ్లాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని,గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని అన్నారు.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పా లని,ఆరుబయట వాహనా లకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలని,వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పా టు చేసుకోవాలని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగ దు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసు కెళ్లాలని,బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టు కోవాలని, బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారని తెలిపారు. అనుమానిత వ్యక్తుల కద లికలను గమనించి పోలీసు లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమా చారం అందించాలని,దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబ ర్‌ను సంబంధిత పోలీసు స్టేష న్ అధికారులకు తెలపాల పాలని దీంతో వారి వివరా లను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాల నీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలని. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 దయల్ లేదా నారాయణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలనీ తెలిపారు.

# గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 20 జనం సాక్షి** శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.

శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలియజేయాల న్నారు. సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణయ్య కొత్తకోట సిఐ రాంబాబు ఆత్మకూరు సిఐ శివకుమార్ స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డిసిఆర్బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్స్,విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య యాదవ్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి):**నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండా సత్య యాదవ్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు,అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయమే సత్య యాదవ్ రాజకీయ గురువులు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి నివాసాలకు వెళ్లి వారి ఆశీస్సులు తీసుకున్నారు.వారు సత్య యాదవ్ ను శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించి ఆశీర్వదించారు.ఆ నంతరం పార్టీ నాయకులు,అభిమానులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సత్య యాదవ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అన్నదానం చేశారు.



## ఠాకూర్ బాలాజీ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల వెంకటేష్

**వెల్దండ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** :కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు శ్రీ ఠాకూర్ బాలాజీ సింగ్ గారి తండ్రి రతన్ సింగ్ ఇటీవల మరణించిన విషయాన్ని తెలు సుకొని వారి ఇంటికి వెళ్లి ఉప్పల వెంకటేష్ అన్న పరామర్శించారు. ఇందులో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బలరామ జయంతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి):** రైతులకు ఆరాధ్య దైవం అయిన బలరాముడు జన్మదిన పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పళ్ళబురుజు బహార్ పేట వెంకటేశ్వర దేవాలయం లో బి కే ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఆధ్వ ర్యంలో బలరాముని చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. బి కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్ నగర ఉపాధ్యక్షుడు తంగ విశ్వనాథ్ రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడు, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, సహాయ కార్యదర్శి బాపనపల్లి రాము, బాపనపల్లి శివప్ప, పూల మాల రాజు, గొల్ల ఈరప తమ్మలి ఆంజనేయులు, బాపనపల్లి మహారాజు, తమరి ఆంజనేయులు, బండ గొండ ఆంజనేయులు, మన్నె సతీష్ కుమార్, అప్పిరెడ్డిపల్లి కళ్యాణ్, గాళ్ళ రాజు, ఆకుల శ్రీనివాస్, ఫుట్బాక్ ఆనంద్, గడ్డం రానా, పొలముల అంజప్ప, బాలకృష్ణ పొలముల హనుమంతు, ఆకుల చంద్రప్ప, బసప్ప పాల్గొన్నారు.



## కొత్త రెండు పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం ఎ.రషీద్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించిందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకో వాలని నారాయ ణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధి కారి ఎం. ఎ.రషీద్ కోరారు. ఇందిరమ్మ మైనారిటీ మహి ళా యోజన వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి 50 వేల సాయం, రేవంతన్నా కా సహా రా మిస్కీన్ల కోసం ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కోసం ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ ను కేటాయించడం జరిగిందన్నారు. అర్హత కలిగి న మైనారిటీ మహిళలు, ఫకీ ర్, దుదేకుల వారు తమ ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లో tgobm ms.cgg .gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించ డానికి వచ్చేనెల 6 న చివరి తేదీ అని వివరించారు. ఈసదవకాశాన్ని మైనారిటీ మహిళలు, ఫకీర్, దుదేకుల వారు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

# పోలీసులు ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి

**– జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 20 9జనంసాక్షి)** వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం ఉదయం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పట్టాలియన్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3 రోజులు నిర్వహించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీసుశాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. వ్యాయమాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకో వాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి



54

**మల్దకల్ సెప్టెంబర్ 20(జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడే వారి నుంచి ఆశించిన ఫలితాలు వస్తాయని,తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులలో పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఇంటిదగ్గర విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరిచేలా చదివించాలని, పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని కోరారు. పిల్లలు బడికి-పెద్దలు పనికి అనే నానుడిని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్,జాకీర్ హుస్సేన్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం**

**గట్టు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. నల్లా రెడ్డి





అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చెన్నయ్య హాజరయ్యారు. ఎంపీడీవో చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుపై ఏకాగ్రత ఉంచి సచ్చీలురుగా, సాధనపరులుగా ఎదుగుతూ గట్టు మండల తదుపరి తరానికి ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఉపాధ్యాయులు జిన్ను నరసింహులు గౌడ్, రమేష్, నరసింహులు, పరుశురాం, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, వెంకటేశులు, సుజాత, వీరేష్, ఆశాబి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి సన్నిధిలో హైకోర్టు జడ్జి

**మానవపాడు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**



అలంపూర్ పట్టణంలో, వెలిసిన ఐదో శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఉభయ అలయాలను శనివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎన్ వి శ్రావణ్ కుమార్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవాలయాల విశిష్టత గురించి వివరించారు. వీరితో పాటు గద్వాల జిల్లా జడ్జి ప్రేమలత, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ, సీఐ రవిబాబు, ఎస్సై వెంకటస్వామి, ఉన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థి బానవత్ లావణ్య

**వెల్దండ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**



వెల్దండ మండల పరిధిలోని కల్యాను వాగు తండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్ శారద ల కూతురు లావణ్య కష్టపడి చదివి ములుగు జిల్లా ఆర్ వి ఎం మెడి కల్ కళాశాల ఎంబిబిఎస్ లో సీటు సాధించారు.ఎంబిబిఎస్ సీటు సాధించిన లావణ్యను గ్రామస్తులు మండల వాసులు అభినందించారు. అంతేకాకుండా ఊరికి, మండలానికి మంచి పేరు తెచ్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మహీంద్ర షోరూమ్ పైన చర్యలు తీసుకోవాలి : సీపీఐ

**- 10వ రోజుకు చేరిన మహేంద్ర షోరూం ముందు నిరసన**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
గద్వాల మహీంద్ర షోరూమ్ పైన చర్యలు తీసుకోని దాసరి బిసన్న కు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై మూడు చేతి వేళ్ళుకోల్పోయి న్యాయం కావాలని శనివారము మహీంద్ర షోరూమ్ ముందు 10రోజులు గా ధర్నా చేస్తున్న బిసన్నకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మహీంద్ర షోరూం లో వాహనం తీసుకోని అది సారిగ్గా లేదు దీన్ని నడిపితే ప్రమాదం ఉందని ఎన్ని సార్లు మోరపెట్టుకున్న వేరే వాహనం ఇవ్వకుండా చాలా నిర్లక్ష్యం వహించడం జరిగిందన్నారు. బీసన్నకు న్యాయం చేసేదాకా తాము వదలమని ఈ సందర్భంగా ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్,ఉమ్మడి పాలమూరు జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ఎండి సుభాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశన్న,ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,హెూలీయ దాసరి సంఘం నాయకులు, బిసన్న వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

**వెల్దండ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**
నిరుపేదలకు వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో పరిధిలోని గంటల రమేష్ ముదిరాజ్ రూ.40000/ చెక్కు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ,శివ, సమీర్, రాజు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**
మండలంలోని పలువురికి క్కులను నాయకులు అందజేశారు. పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ఇద్దరి బాధితులకు కేశమల్ల కృష్ణ కు, గంగాపురం ఎల్లమ్మ రాములయ్య16,000/- వేల రూపాయల చెక్కు, పబ్బు కల్పన 22,500/- వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకూ అందజేశారు. నాయకులు గుద్దటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు, నెంట శ్రీను, గంగాపురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు ఉపయోగకరంగా కావేరమ్మపేట సంత

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఎండ్లుగా కొనసాగుతున్న పశువుల సంతతో పాటు నూతనంగా గొర్రెలు, మేకల సంత ఏర్పాటు చేయడం పట్టణం, నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. కావేరమ్మపేట పశువుల సంతలో శనివారం కొత్తగా ఏర్పాటు చేసిన గొర్రెల, మేకల సంతను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంతలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ సారిక, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చార్జీలు పెంపు దారుణం

**- బిఆర్ఎస్ యువ నాయకుడు జంగిలి ఆనంద్**

**వెల్దండ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**



పెత్తర అమావాస్యకు పెద్దలకు పెట్టుకునేందుకు వచ్చే ఆర్టీసీ ప్రయాణికులకు, దసరా సెలవులకు వచ్చే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం బంపర్ ఆఫర్ పెట్టింది.. శనివారం ఉదయం కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వెళ్లే వారికి రూ .130 చార్జి ఉండగా సాయంత్రం వచ్చే వారికి అది కాస్త బంపర్ ఆఫర్ గా మారి రూ. 190కి చేరుకుంది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా కంగుతున్నారు.. శనివారం ఉదయం నార్మల్గా ఉన్న ఆర్టీసీ చార్జీలు సాయంత్రం గల్లా అమాంతంగా పెరిగిపోయాయి.. వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఆనంద్ అనే వ్యక్తితో పాటు మరికొంతమంది దసరా సెలవుల్లో వస్తున్న తమ పిల్లలను తీసుకొచేందుకు హైదరాబాదుకు వెళ్లి సాయంత్రం వచ్చేసరికి ఆర్టీసీ చార్జీలు పెంచడంతో ఒక్కసారిగా కంగుతున్నారు. ఇదేమిటని కండక్టర్ ప్రశ్నించగా పెత్తర అమావాస్య పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచిందని మేమేం చేయలేమని జవాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆనంద్.. వెల్దండలో విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు ఉచితం అంటూ పురుషులపై ఇలా చార్జీలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ మండిపడ్డారు. ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్ , ప్రవీణ్, రవి, కళాకారుడు వెంకట్ తదితరులు ఉన్నారు.

## కళాకారులకు డప్పుల అందజేత

**- కాయితి యాదవ రెడ్డి**

**వెల్దండ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పెద్దా పూర్ గ్రామంలో శనివారం కాయితి యాదవ రెడ్డి కళాకారులకు 15 డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న వృత్తిని ఎప్పుడూ మరువద్దంటూ తెలియజేశారు. అంతేకాకుండా పెద్దాపూర్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కులాలకు మతాలకు పార్టీ లకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు.పుట్టిన గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు.గ్రామ అభి వృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు సుధాకర్, రెడ్డి పోలే రాజు, రమేష్ నాయక్, కొప్పు కృష్ణయ్య, పోలే హరి కృష్ణ, కాటిక సహదేవ్, పాపయ్య, పోలే వినోద్,పోలే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ (ఎస్సెల్టీయే) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు, మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ లు గోపాల్, చిన్నయ్యలు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకే ఈ అవకాశం ఉందన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు, రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయించిన తెలంగాణ కవులైన 11మంది కవుల గురించి వ్యాసం రాయాలన్నారు. కవులు, బమ్మెర పోతన, దాశరధి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, వట్టి కోట ఆళ్వార్ స్వామి, వానమామలై వరదాచార్యులు, సురవరం ప్రతాపరెడ్డి, సామల సదాశివ, బోయ జంగయ్య, పాకాల యశోద రెడ్డి, కాళోజీ నారాయణరావు, డాక్టర్ సి.నారాయణరెడ్డి లపై పాఠశాల స్థాయిలో కవుల గురించి వ్యాసరచన పోటీ పెట్టి ప్రతి పాఠశాల నుంచి ఒక అమ్మాయి ఒక అబ్బాయి రాసిన రెండు వ్యాసాలను జిల్లా స్థాయి పోటీలకు పంపించవలసి ఉంటుందని వారు తెలిపారు. అలా జిల్లా స్థాయిలో ప్రత్యక్ష పోటీకి ఎంపికై వచ్చిన 50 వ్యాసాల నుండి 5 గురుని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపించనున్నట్లు కన్వీనర్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలోనూ గెలిచిన విద్యార్థులందరికీ లక్ష రూపాయలను బహుమతులుగా పంచనున్నట్లు నిర్వాహకులు నిర్ణయించినట్లు వారు తెలిపారు. జిల్లా స్థాయికి ప్రతి పాఠశాల నుంచి రెండు వ్యాసాలు పంపించాలన్నారు. వీటికి చివరి తేదీ 6 అక్టోబర్ 2025 గా నిర్ణయించారు. అందువలన జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరిని ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొనేటట్లు చేసి, ప్రతి పాఠశాల నుంచి రెండు వ్యాసాలను పంపించేలా తెలుగు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, ఇందుకు గూగుల్ ఫాం నింపాలన్నారు. విద్యార్థులు చేత తెలంగాణ కవుల ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా ఉన్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాలకు 9492765825, 9441456232 నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

# అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ముందు నిరసన

**- స్పందించిన అధికారులు ఇద్దరనీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
ఈనెల 17న ప్రోటోకాల్ రగడపై బీసీ నినాదంతో ప్రజా ప్రతినిధులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్ గేటు ముందు ఆందోళనకు దిగారు. స్పందించిన జిల్లా అధికారులు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలలోనికి వెళితే ఈనెల 17న ప్రజాపాలనదినోత్సవం నాడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప లను అవమానించిన వారిపైన చర్యలు తీసుకోవాలని శనివారం కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలపడంతో స్పందించిన జిల్లా స్థాయి అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘన అనుచిత ప్రవర్తన ఆరోపణలో భాగంగా కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ మల్లేష్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ సిసి సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ గౌడ్ ను విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రోటోకాల్ లోపాల కారణంగా మల్లేష్ రాఘవేంద్ర గౌడ్ ఇద్దరు విచారణ పూర్తయ్యే వరకు ప్రధాన కార్యాలయం అనుమతి లేకుండా తమ హెడ్ క్వార్టర్స్ ను విడిచి వెళ్లరాదని ఉత్తర్వులో పేర్కొన్నట్టు తెలిసింది.




## కడవేర్గు పాఠశాలలో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ సంస్థ బాలచెలిమి గ్రంథాలయ ఏర్పాటు

**చేర్యాల సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** రాష్ట్రంలో బాలల వికాసానికి బాలచెలిమి పేరుతో బాలల పత్రిక నిర్వహిస్తూ అదే పేరుతో గ్రంథాలయాలు నెలకొల్పుతూ ' చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ సంస్థ' చేస్తున్న కృషి గొప్పదని కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజమణి అన్నారు. శనివారము నాడు పాఠశాలలో "బాలచెలిమి గ్రంథాలయాన్ని" ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మరుమూ లగ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సౌకర్యం కోసం వారు పదివేల రూపాయల విలువగల బాలసాహిత్య పుస్తకాలను అందించి,గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినందుకు చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ బాలచెలిమి సంపాదకులు శ్రీ మణికొండ వేదకుమార్ గారికి కన్వీనర్ గరిపల్లి అశోక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభించిన 24 పాఠశాలల్లో కడవేర్గు పాఠశాలకు ఈ అవకాశం దక్కడానికి కారణమైన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు




గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు రమేశ్, చంద్రశేఖర్ రావు, కృష్ణమూర్తి, లింగాచారి, రామకృష్ణ, మమత, సాజిదా, అరుణ, ప్రీతి, సిఆర్ పి రవీందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తిరుపతి రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలలో మెరిసిన పేదింటి బిడ్డలు

**గట్టు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం, ఆరగిద్ద గ్రామానికి చెందిన బోయ హనుమంతు కూతురు బోయ అంజలీ,





మహబూబ్ నగర్ ప్రభుత్వమెడికల్ కాలేజీలో మరొక విద్యార్థి బోయగూడం గ్రామానికి చెందిన కప్పగంటి నర్సింలు కూతురు కప్పగంటి మానస నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వీరిద్దరు బాలికలు ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. విద్యార్థినిలు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని కష్టపడి చదివి మెడిసిన్లో సీట్లు దక్కించుకున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యం అని అన్నారు. విద్యార్థినిలు మెడిసిన్‌లో సీట్లుసాధించడం పట్ల,గ్రామస్తులు, కుటుంబ సభ్యులు,అందరూప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### ఎంబిబిఎస్ సీటు సాధించిన శేషంపల్లి విద్యార్థిని ఎస్ అనన్య

**మల్దకల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి మనుమరాలు సంజీవరెడ్డి రాధ దంపతుల కుమార్తె ఎస్ అనన్య ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించింది.అదేవిధంగా గ్రామం నుండి విద్యార్థినీ అనన్య మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన అనన్య తాత పటేల్ బ్రదర్స్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.


S.ANANYA

# ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్‌గా సౌమ్య

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
మంచిర్యాల లోనీ పద్మనాయక కమ్యూనిటీ హాల్ లో ఈనెల 18,19 తేది లలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రాంత కార్యవర్గ సమావేశాల్లో రాష్ట్ర కార్య సమితి సభ్యురాలుగా వున్న సౌమ్య ను పాలమూరు జిల్లా కన్వీనర్ గా ఎన్నికయ్యారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సౌమ్య జిల్లా కన్వీనర్ గా ఎన్నికైనందుకు విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలమూరు విభాగ్ కార్యాలయంలో కార్యకర్తలందరు కలిసి సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**
**– ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సౌమ్య**

ఏబీవీపీ తరపున విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సౌమ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం "జనం సాక్షి" తో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏబీవీపీ ప్రధాన లక్ష్యంగా తాను నిరంతరం పోరాడుతానని అన్నారు.

# నల్లమల్ల ఉపాధ్యాయులకు దక్కిన అరుదైన గౌరవం

**అచ్చంపేట సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా వివిధ మండలాలలో నిర్వహించిన బోధన సామాగ్రి మేళలో ప్రథమ మరియు దిత్వీయ స్థానంలో నిలిచిన ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి బోధన సామాగ్రి (టిఎల్ఎం) నిర్వహించిన మేళ లో గణిత విభాగంలో ప్రథమ బహుమతి పొందిన సిపిఎస్ అమ్రాబాద్ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు కె.ఎల్లయ్యని అమ్రాబాద్ మండలంలో విజయమోహన్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా అమ్రాబాద్ మండల డిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శివలింగం మాట్లాడుతూ గణిత విభాగం లో అమ్రాబాద్ మండలానికి రావడం చాల గౌరకారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల ఎంఇఓ బాలకిషన్ ,జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జె బాలకిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు అశోక్, కోటి,



అమ్రాబాద్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అనిల్, అజిత్,శివ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడలలో ప్రతిభ చూపిన కల్వరాల విద్యార్థులు

**వీపనగండ్ల సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో మండల స్థాయి అండర్ 17 అండర్ 14 కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడా పోటీలు స్కూల్ గేమ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు అండర్ 14 బాలికలు కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం గెలుపొందారు. అలాగే అండర్ 17 లో బాలుర కబడి పోటీల్లో ద్వితీయ స్థానం గెలుపు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించినటువంటి మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలో కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థు లు ప్రతిభ ఘనపరచడం లొ ఆనంద వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు ప్రతి ఆటలొ సలహాలు సూచనలు ఇస్తూ విజయాలకు కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులను, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందించారు అభినందిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు గెలుపు పొందిన విద్యార్థులను ఘనంగా అభినందించారు.



# ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి - ఆపరేషన్ అవసరం ఉన్న పేషంట్లకోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు**



**తూప్రాన్, సెప్టెంబర్ 20(జనం సాక్షి):** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ పట్టణంలోని మహంకాళి దేవాలయం ప్రాంగణంలో సిఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్, సూర్య మెడికల్ సంయుక్త సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. సూర్య మెడికల్ యాజమాని బొద్దు శ్రీహరి రమ్య సౌజన్యంతో శనివారం ఘనంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బొద్దు శ్రీహరి 54వ జన్మదినం సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ ఆధ్వర్యంలో వేణుతో కలిసి ఆయనను గజమాల, పగిడి టోపీ, శాలువా కప్పి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వైద్యులు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు చాలా అవసరమని, సమాజ సేవలో ముందుండే సంస్థలు, ఆస్పత్రులు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ వైస్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సూర్య మెడికల్ యాజమాని బొద్దు శ్రీహరి రమ్య, సిఎంఆర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. నాయకులు రాజమొల్ల బిక్షపతి గౌడ్, రామునిగారి మహేష్ గౌడ్, తాటి విఠల్, రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, తాటి వెంకటేష్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, సామల అశోక్ కుమార్, అర్.అంజా గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మధు, ఇతరులు పాల్గొన్నారు. సిఎంఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ శివ, మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ, అసిస్టెంట్ అప్తమాలజిస్ట్ అనూష తోపాటు హాస్పిటల్ ట్రైనీ డాక్టర్లు, విద్యార్థులు, సిబ్బంది, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ మేనేజర్ మధు, నాగరాజు, వినోద్ కుమార్ తదితరులు శిబిరాన్ని విజయవంతం చేశారు.



## పండుగ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 ( జనం సాక్షి ):** బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించబడిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. వయస్సు నిండని పిల్లల చేత వాహనాలు నడపించడం చట్టపరమైన నేరం, ప్రమాదకరమూ కాబట్టి, అలాంటి చర్యలు జరగకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలి అని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పండుగ వేళల్లో తమ పిల్లల భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన, కళాప్రదర్శన



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 20 :** జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో సీజనల్ వ్యాధులపై విష జ్వరాలపై అప్రమత్తం ఉండాలని కోరుతూ కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సారథి కవి గాయకుడు పిన్నింటి రత్నం కళాకారుల టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని విష జ్వరాలు అనగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికున్ గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఈగలు దోమలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రైడేగా పాటించాలని మనమందరం పరిశుభ్రత గ్రామంగా తీర్చిదిద్దా లని అన్నారు. గంజాయి మత్తుకు యువత దూరం గా ఉండాలని డ్రగ్స్ మహమ్మారిని తరమాలని తన పాటలతో మాటలతో ప్రజలను చైతన్య పరిచారు.

ఈ కార్యక్రమంలో సారథి కళాకారులు ననువాల కనకయ్య, గంటె హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండ బిక్షపతి, ఏల్ల సిద్దులు, రాచపల్లి శైలజ,తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల హక్కులు అమలు చేయాలి

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో ఎన్నికల హామీ ప్రకారం వికలా ంగుల పెన్షన్ రూ.6000 తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ.15000 ఇవ్వాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత గీతా కార్మికుల ఆసరా పింఛన్లు ఎన్నికల ముందు చెప్పిన హామీలు వికలాంగుల హక్కుల పోరాట సమితి గజగట్లపల్లి గ్రామ కార్యదర్శి సంతోష్ కి జిల్లా మహిళా అధ్యక్షు రాలు ముత్తగారి స్వరూప గ్రామ కమిటీ అధ్యక్షుడు మంద్రాతి సిద్ధిరాములు ఉపా ధ్యక్షులు సంకాపురం బిక్షపతి కార్యదర్శి ధర్పల్లి బాలమణి కోశాధికారి బత్తిని రామవ్వ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి దుర్గమ్మ ఆధ్వర్యంలో కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం



**చిలప్ చేడ్,20సెప్టెంబర్ జనంసాక్షి :** మండలంలోని అజ్జమర్రి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. రోడ్డుకు ఇరుప్రక్కల పిచ్చి మొక్కలను తొలగిస్తూ మురికి కాలువల వెంబడి చెత్తచెదారాన్ని శుభ్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నగేష్ మండల ప్రధాన కార్యదర్శులు కొర్పోల్ సత్యనారాయణ లస్కరి వెంకటేశం మండల మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు అశోక్,బిక్షపతి,శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులు దశరథ్,లక్ష్మణ్, బాబు, యాదగిరి,మల్లయ్య,నరసింహా గౌడ్,శేఖర్,బీరప్ప,ప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన శేషంపల్లి విద్యార్థి

**మల్దకల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన పోతులపాటిరెడ్డి శారదమ్మ దంపతులు కుమారుడు పోతులసత్యనారాయణ రెడ్డి ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి నిర్మల్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించారు.అదేవిధంగా గ్రామం నుండి ఇద్దరుకి మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల శేషంపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**- జిల్లా విద్యాధికారి రాధ కిషన్**

**తూప్రాన్ సెప్టెంబర్ 20( జనం సాక్షి):** విద్యార్థులకు ఉపాధ్యాయులు చేసిన సేవలు మరువరానిదని జిల్లా విద్యాధికారి రాధ కిషన్ తెలిపారు. తూప్రాన్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుల విద్య విద్యార్థులకు చేసిన బోధన మరువరని అన్నారు. ఉపా ధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మండలములోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది






**- టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని లక్ష్యం దిశగా కష్టపడి చదివి మట్టిలో మాణిక్యం లాగా మెరవాలని, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) పట్టణ కమిటీ, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కాసేపు బతుకమ్మ ఆడుతూ పాడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేదికపై ప్రసంగించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్, సీనియర్ జర్నలిస్టు కొండకింది మాధవరెడ్డి, కందికొండ మోహన్, పట్టణ కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి రమణ కుమార్, కొల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు మాలే. రాజేందర్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, సాయిలు ప్రసాద్, బూషపాగ శ్రీను, పవన్ అధ్యాపకులు ఉమాదేవి, వనిత, రమ్య, శోభారాణి, అంజయ్య, కోదండ రాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

**అమరవాయిలో బతుకమ్మ వేడుకలు**



**మల్దకల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నరేష్, ఉపాధ్యాయులువిష్ణు, అక్షితుడు, సుమలత,అనిత, ఋషిరాజు,ధనుంజయ, సరిత,ఆనంద్ కుమార్,అరుణ కుమారి,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** స్థానిక ఈశ్వర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కోలాటాలు, దాండియా ఆటలు ఆడుతూ ఆబాల గోపాలం సంతోషించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీవ్ ప్రియదర్శన్, అకాడమిక్ కోఆర్డినేటర్ శివరాం రెడ్డి, అకాడమిక్ డీన్ చంద్రశేఖర్, సి-ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక, ఉపాధ్యాయులకు విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన, డీఈఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు డీఈవో ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ యస్ ఫాతిమా రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా తెలంగాణ పూల పండుగ బతుకమ్మ**



**కృష్ణ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముడుమాలలో బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,ఆస్మా నిషాత్, జ్యోతి,పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష సోఫీ, శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, హఫీజా, విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మీ, సుజాత, వెంకమ్మ, పార్వతమ్మ, ,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు**

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండగ ప్రారంభ నేపథ్యంలో అట్టహాసంగా సంబరాలు నిర్వహించారు. ప్రకృతిలో సహజంగా లభించే పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, పూజించి బొడ్డెమ్మలు, కోలాటాలతో బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారుబతుకమ్మ సంబరాల అనంతరం బతుకమ్మలను శ్రీరంగాపూర్ రిజర్వాయర్లో నిమజ్జనం చేశారు. పాఠశాల ఉపాధ్యా యులు రాజు, దామోదర్ బాబు, సమ్రీన్ బేగం, మాజీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

**కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**



**వెల్దండ సెప్టెంబర్ 20 ( జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశా లలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ప్రిన్సిపల్ స్రవంతి, ఉపాధ్యాయులు లలిత, ప్రసన్న, రేణుక, ఉమాదేవి, గంగాభవాని, రమాదేవి పాల్గొన్నారు.

**శ్రీ సాయి స్కూల్ , సింగారం ఉన్నత పాఠశాల లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ (జనం సాక్షి):** నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సింగారంలో విద్యార్థులు ,ఉపా ధ్యాయురాలు అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడు కలు జరుపుకున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ సాయిలీల, పాఠశాల సభ్యులు రేఖ, ప్రిన్సిపాల్ బాలప్ప, సింగారం ఉపాధ్యాయులు ,సి హెచ్. నర్సింహా, సురేందర్ గౌడ్,సునీల్ రెడ్డి,రా హుల్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా దసరా,బతుకమ్మ వేడుకలు**

**గట్టు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామం పరిధిలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో దసరా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న ఉపాధ్యాయులు రాజు,అశోక్, పరుశురాం,వాలంటీర్ దానయ్య విద్యార్థుల బృందం పాల్గొన్నారు.



**ఘనంగా బతుకమ్మ సంబరాలు**



**మల్దకల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ వేడకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు**




**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండగ ప్రారంభ నేపథ్యంలో అట్టహాసంగా సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు పాఠశాల ఉపాధ్యాయులు రాజు, దామోదర్ బాబు, సమ్రీన్ బేగం, మాజీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ బేగం విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా బతుకమ్మ సంబరాలు





- రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట
- సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ ని అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు రూపొందించిన బతుకమ్మ పాటను కలెక్టర్ సందర్భంగా ఆవిష్కరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, లిరిక్స్,సింగర్, యాక్టర్స్, మ్యూజిక్, కొరియోగ్రాఫర్, డ్రోన్, అందరూ చాలా బాగా నటించారని కొనియాడారు.

**వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 20( జనం సాక్షి)** సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు ముందస్తుగా పాఠశాల యాజమాన్యం కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





**శాంతినికేతన్‌లో బతుకమ్మ సంబరాలు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 20(జనం సాక్షి)** సదాశివపేట పట్టణం లోని శాంతినికేతన్ విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం అనుగుణంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాలి పటేల్ అరవిందశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




**కొడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో**

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





**అక్షర పాఠశాలలో బతుకమ్మ సంబరాలు**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని అక్షర కాన్సెప్ట్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవార్ల రూపంలో చిన్నారులు వేసిన వేషధారణ పలువురిని ఆకట్టుకుంది.

**ఎరవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు బతుకమ్మ సంబరాలు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి, పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, వైస్ ప్రిన్సిపల్ మహిమ శ్రీ,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**విశ్వశాంతి విద్యాసంస్థలో బతుకమ్మ వేడుకలు**

**మానవపాడు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో విశ్వశాంతి విద్యా సంస్థలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరెస్పాండెంట్ ఆస్పరి మంజుల, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, పాఠశాల బృందం పాల్గొన్నారు.

**పుట్టకోట స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు**

**తూప్రాన్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** తూప్రాన్ పుట్టకోట స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు రజిత రెడ్డి, పద్మ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



పుట్టకోట స్కూల్ లో బతుకమ్మ సంబురాలు



## ఏడుపాయల దుర్గా భవాని శరన్నవరాత్రి ఉత్సవాలకు రండి

- జిల్లా కలెక్టర్కు ఆలయ ఈవో ఆహ్వానం

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల లో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి 02.10.2025 వరకు వన దుర్గ భవాని అమ్మవారి కి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఆహ్వానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు వేదపండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను, అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.



## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు. పోలీసుల సంపూర్ణ మద్దతు

- హద్నూర్ ఎస్సై డి.సుజిత్




**న్యాల్ కల్, సెప్టెంబర్ 20, (జనం సాక్షి):** ఈ నెల 22 నుండి తొమ్మిది రోజుల పాటు కొనసాగే దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు, భక్తులు శాంతియుతంగా, సామరస్యంగా ఘనంగా జరుపుకోవాలని, అందుకు స్థానిక పోలీసుల సహకారం సంపూర్ణంగా అందిస్తామని హద్నూర్ ఎస్సై సుజిత్ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండపాల నిర్వాహక భక్తులు ముందస్తుగా సమాచారం ఇచ్చి, పోలీసులకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని సూచించారు. మండలంలోని ముంగి గ్రామ శివారులోని శ్రీ ఆదిలక్ష్మి మాత (ఆశ్రమం), రత్నాపూర్ లోని దుర్గామాత, తాటిపల్లి లోని భవాని మాత, న్యాల్ కల్ లోని శ్రీ భవాని మాత, తదితర గ్రామాల్లో భవాని మాత శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వాహక భక్తులు ఘనంగా జరగనున్నాయని, ప్రధానంగా మండపాలు, మండపాల ఆవరణలో ఎలాంటి అపశృతి జరగకుండా నిర్వాహక భక్తులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శరన్నవరాత్రి ఉత్సవ వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు కొనసాగిన, విఘాతం కలిగించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ఇంటర్మీడియట్ .. కీలకం

**పాపన్నపేట,సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు,నిష్ణాతులైన అధ్యాపకులు,డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని రకాలైన వనరులు అందుబాటులో ఉన్నాయని,మండల పరిధి లోని విద్యార్థులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ అనేది కీలకమైన స్థాయి అని ఈ దశలో మనం చేసే కృషి ద్వారానే మన భవిష్యత్తు నిర్ణయించ బడుతుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సైతం కళాశాల పట్ల తమకు గల అనుభవాలు, అనుభూతులు పంచుకున్నారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కార్యక్రమాన్ని ఉత్తేజ పరిచారు. అధ్యాపకులు సతీష్, శ్రీనివాస్,సంతోష్,శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్, రమేష్,సంధ్యారాణి,దేవదాసు,నవీన్ కుమార్, ప్రణీత్ రెడ్డి,మధుసూదన్ కళాశాల సిబ్బంది రాజు,జగదీశ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు .



# ఎండు గంజాయి దహనం

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20( జనం సాక్షి)** ప్రభుత్వ నిషేధిత ఎండు గంజాయి,ఆల్ప్రాజోలం దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన 20 కేసులలో సీజ్ చేయబ డిన ప్రభుత్వ నిషేధిత 583 కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్యగౌడ్, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.



## మహీంద్రా వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**న్యాల్ కల్, సెప్టెంబర్ 20, (జనం సాక్షి) :** జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా వారి సౌజన్యంతో మండలంలో ఉచితంగా పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణపతి ఆధ్వర్యంలో శనివారం గుంజేటి, గణేష్ పూర్ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి పలు పాడిగేదెలు, ఆవులు, కోడెదూడలు, ఎద్దులు, గొర్రెలు మేకలు, తదితర మూగ జీవాలకు అవసరమైన ఆరోగ్య చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో మహీంద్రా కర్మాగారం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పశు వైద్యం బృందం, స్థానిక పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల .. సంబురం



**పాపన్నపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన, రేవంతన్నా కా సహారా పథకాలు ఉద్దేశించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కి అ కులస్థులు ధన్యవాదాలు తెలు పుతూ శనివారం పాపన్నపేటలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వం దూదేకుల కులస్తులను పట్టించుకోలేదని వారు విమర్శించారు. రూ. 30 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దూదేకుల జహంగీర్, దూదేకుల యాదుల్ పాషా,దూదేకుల పాషా,దూదేకుల తాజుద్దీన్, దూదేకుల అఫ్జల్, సద్దాం హుస్సేన్, దూదేకుల ఖాజా పాషా,మొహమ్మద్ తబ్రేజ్ పాల్గొన్నారు.

## మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నాగలగిద్ద సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** నాగల్ గిద్ద మండలం మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మోడల్ హాస్టల్ విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఈ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల నుండి మాడల్ హాస్టల్లో సదుపా యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కాగా ఇప్పుడు వారికి వాటర్, డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని తెలుసుకొని వారితో మాట్లాడారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మాజీ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ హాస్టల్లో నీటి సమస్య ఉంది అని అధికారులకు చెప్పిన వారు పట్టించుకోవడంలేదని మేము గ్రామ పంచాయతీ నుండి ట్యాంకర్ పెట్టుకుంటే ఈ ప్రభుత్వం ట్యాంకర్ కు డబ్బు లు వసూలు చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యేకి వివరించారు. వెంటనే ఉన్నతా ధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను, వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకు మేము పోరాటం చేస్తామని తెలిపారు. వారితో పాటు కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, నాయకులు భీమన్న, సూర్య ప్రకాష్ రెడ్డి, పున్లిక్,శాంతప్ప తదితరులు ఉన్నారు.

## రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 20(జనం సాక్షి)** మండల కేంద్రమైన చిన్న శంకరంపేట లో శనివారం డాగ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. దసరా పండుగ ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఇటీ వల బ్యాక్స్ పౌడర్ పట్టు పడడంతో తనిఖీలు చేశామని మత్తుపదార్థాలు ఎవరు అమ్మిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నారాయణ తెలిపారు. అలాగే యాంటీ డ్రగ్ నిర్మూలనకు నార్కోటిక్ జాగిలాలతో పరీక్షలు నిర్వహించారు.



## నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ

**- గంప బాలకిషన్ గుప్తా, ప్రిన్సిపల్ ఇంజనీర్, ఎన్విడియా కంపెనీ, అమెరికా**




**నంగునూరు, సెప్టెంబరు 20( జనం సాక్షి) :** నేర్చుకోవడం అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ అని, విద్యార్థులు దానిని నిరంతరం కొనసాగిం చాలని అమెరికాలోని ఎన్విడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా సూచి చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్దిపేట ప్రభుత్వ పాలి టెక్నిక్‌లో 2024-25 సంవత్సరంలో డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరి కాలోని ఎన్విడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు డిప్లొమా పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో ఎంత పెద్ద సమస్య వచ్చినా, కష్టమైనా దాన్ని ఎదుర్కొని పరిష్కార మార్గాలు కనుక్కోవాలని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు విడిచిపెట్టి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని చెప్పారు. అనం తరం విద్యార్థులు కెరీర్ కు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానాన్ని సాధించిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అభినవ్, షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస రెడ్డి, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, వైదేహి, విజయ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, దీపిక, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## భైరన్ పల్లి గ్రామాన్ని వీర భైరన్ పల్లిగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ వినతి



**చేర్యాల/మద్దూరు సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలంలోని భైరన్ పల్లి గ్రామాన్ని వీర భైరన్ పల్లిగా మార్చాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఇటీవల జరిగిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భైరన్ పల్లి గ్రామంలోని రజాకార్ల దాడిలో వీరోచితంగా పోరాడి అమరులైన వారికి నివాళులర్పించి రూ, 10 లక్షలు స్తూపం, బురుజు అభివృద్ధి కోసం ఇవ్వగ గ్రామ ప్రజల కోసం మేరకు భైరన్ పల్లి గ్రామాన్ని విర భైరన్ పల్లి గ్రామంగా పేరు మార్చాలని తమ దృష్టికి తీసుకురాగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రామ ప్రజల కోరిక నెరవేర్చే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ పేర్కొన్నారు. భైరన్‌పల్లి గ్రామస్తుల ప్రతిఘటన, త్యాగం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యానికి చిహ్నంగా నిలుస్తాయి. గ్రామస్తుల అత్యున్నత త్యాగం, పరాక్రమానికి గుర్తింపుగా, అమరవీరుల వీరోచిత వారసత్వాన్ని రాబోయే తరాలకు గుర్తుచేసుకునేలా గ్రామం పేరును అధికారికంగా "వీర భైరన్ పల్లి"గా మార్చాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.